క్లుప్తంగా

స్వామిత్వ సర్వే పరిశీలన



స్వామిత్వ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ పోలప్ప

కదిరి అర్బన్: మండలంలోని యర్రదొడ్డి క్వార్టర్స్‌లో జరుగుతున్న స్వామిత్వ సర్వేను గురువారం ఎంపీడీఓ పోలప్ప పరిశీలించారు. స్వామిత్ర సర్వేలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, స్థలాలకు సంబంధించిన వివరాలను సర్వే అధికారులకు తెలియజేయాలన్నారు. స్వామిత్వ సర్వేతో ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా సర్వే జరుగుతోందని ఆయన తెలిపారు.

సబ్సిడీ మంజూరు చేయొద్దు

కదిరి అర్బన్ : ముత్యాలచెరువు పంచాయతీలో తప్పుడు సమాచారంతో ప్రభుత్వ సబ్సిడీ కోసం యత్నిస్తున్నారని, మంజూరు చేయొద్దని గ్రామానికి చెందిన ఎల్ సుబ్బారెడ్డి అనే వ్యక్తి గురువారం పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటస్వామినాయక్, ఎంపీడీఓ పోలప్ప వేర్వేరుగా వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో నరసింహారెడ్డి, నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి ముగ్గురు అన్నదమ్ములని వీరి భూముల పరిష్కారం కోసం అన్నదమ్ముల్లో ఒకరైన నాగిరెడ్డి భార్య భాగ్యమ్మ, వీరి కుమారులు సుధాకర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్ కదిరి కోర్టులో ఓఎస్ నం.7-2024 సూట్ ఫైల్ చేశారన్నారు. ఈ భూవివాదం కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. వీరు పట్టు పరిశ్రమశాఖ షెడ్డుకు దరఖాస్తు చేశారని, సర్వే నంబర్లు 250-1,249, 248 -2ఏలో ఎలాంటి మల్బరీతోట లేదని తెలియజేశారు.

పిచ్చిమొక్కల తొలగింపు



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తీగలను తొలగించిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

ఓడీచెరువు: మండల కేంద్రంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు, తీగలను తొలగించారు. పట్టణ నడిబొడ్డున విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దుస్థితిపై పొంచి ఉన్న ప్రమాదం శీర్షికన సాక్షి దినపత్రికలో గత సోమవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గురువారం సిబ్బంది చేత ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, తీగలను తీసివేశారు.

ఈ- క్రాప్ నమోదు పరిశీలన



చిగిచెర్ల వద్ద ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ లక్ష్మానాయక్

ధర్మవరం రూరల్: పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ- క్రాప్ నమోదు చేయించుకోవాలని ఏడీఏ లక్ష్మానాయక్ రైతులకు సూచించారు. గురువారం చిగిచెర్ల గ్రామ పొలాల్లో చేస్తున్న ఈ క్రాప్ నమోదును ఏఓ ముస్తఫాతో కలిసి పరిశీలించారు. ఈ పంట నమోదు కార్యక్రమం ఈ నెలాఖరు లోపల పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. ఉద్యానశాఖ సహాయకురాలు శిరీష, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాఘవ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నీటి విడుదల



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యేలు

కదిరి అర్బన్: పట్నం సమీపంలోని అక్విడెక్ట్ వద్ద హంద్రీనీవా జలాలను గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి తలుపుల మండలానికి విడుదల చేశారు. కృష్ణాజలాలు కడప జిల్లాకు రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మాధవీరెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు జలహారతి కార్యక్రమం నిర్వహించారు.

హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన

నల్లమాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, జనజాగృతి కదిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ ఎయిడ్స్ ఎలా సోకుతుంది, ఎలా వ్యాపించదు, హెచ్‌ఐవీ ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. జనజాగృతి కదిరి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, సిబ్బంది శ్రీవాణి, శిల్ప, ఐసీటీసీ కౌన్సిలర్ అక్బర్ బాషా, ఎల్‌టీ రాఘవేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి

పుట్టపర్తి టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా సాగింది. కౌన్సిల్ సభ్యులు అధికారుల తీరుపై మండిపడ్డారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా వీధిలైట్లు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని పలువురు కౌన్సిలర్లు సభ దృష్టికి తెచ్చారు. 5 వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం కొంత భాగం వదిలేయడంతో వర్షపు నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు అధికారులు తెలియజేసినా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ సూర్యాగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో వస్తారని, వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి కోరారు.

సాయినగర్ మునిగిపోవడం ఖాయం

వైస్ చైర్మన్ తిప్పన్న మాట్లాడుతూ చిత్రావతి నది సుందరీకరణ పనుల్లో భాగంగా నదికి అడ్డుగా పనులు చేపడుతున్నారని, దీంతో భారీ వర్షాలు కురిస్తే సాయినగర్ మునిగిపోవడం ఖాయమన్నారు. గతంలో ఎగువ కురిసిన వర్షాలకు మూడు వార్డులకు వర్షం నీరు చేరిందని గుర్తు చేశారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. సచివాలయ సిబ్బందితోపాటు మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లను కూడా గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నారని అలాంటివారు సమస్యలు ఎలా పరిష్కరిస్తారని 10 వార్డు కౌన్సిలర్ వెంకటరమణమ్మ అధికారులను నిలదీశారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కమిషనర్ క్రాంతికుమార్, వైస్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం



పాదయాత్ర శంకర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కొత్తచెరువు: వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధైర్య పడొద్దని అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి భరోసా కల్పించారు. మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్ సీపీ బీసీసెల్ అధ్యక్షుడు నారాయణ, కార్యకర్తలు విజయ, యుగంధర్, పెద్దన్న, అశోక్, విష్ణు, బి.గణేష్, యం.మహేష్, ఫణిశేఖర్, వి.పెద్దన్న, ఎ. చంద్రాయుడు, పాదయాత్ర శంకర్, శ్రీనివాసులు తదితరులపై టీడీపీ నేతలు అక్రమ కేసులు బనాయించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆయా కుటుంబాల వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన నబీరసూల్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో అతడిని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. తర్వాత పార్టీ బీసీసెల్ అధ్యక్షులు వడ్డే భాస్కర్ నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. వేములేటిపల్లికి చెందిన చెరువుకోళ్ల విశ్వనాథ్ తండ్రి మల్లికార్జున మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. మీర్జాపురం గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి కుమారుడు నరేష్ కుమార్‌రెడ్డి (26) డెంగీ జ్వరంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. యర్రపల్లి గ్రామానికి చెందిన తిప్పా రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. ఇటీవల మరణించిన రవీంద్రరెడ్డి కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాజారెడ్డి పరామర్శించారు. ఎంపీపీ గాయత్రి రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాసులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



మాట్లాడుతున్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య

తాడిమర్రి: ప్రజా సమస్యల పరిష్కారమే జర్నలిస్టుల ధ్యేయమని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య పేర్కొన్నారు. స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో గురువారం ఏపీయూడబ్ల్యూజే మండలాధ్యక్షులు గుమ్మడం ఓబుళపతి అధ్యక్షతన విలేకరులు భవనాన్ని ప్రారంభించారు. ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకట రంగారావు, ఏపీఎం సాంబశివుడు, ఏపీఓ అనిల్‌కుమార్‌రెడ్డి, వైద్యాధికారి హరిత, వివిధ పార్టీల నేతలు యలక శ్రీనివాసరెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, యర్రగంగు వెంకటేష్, జీ.ఆదినారాయణ, హర్షవర్ధన్, ధనుంజ, నాగభూషణం, అశ్వత్థ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, ఐజేయూ నాయకులు శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు, డివిజన్ గౌరవాధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లు అందిస్తున్న బ్రాంచి మేనేజర్ విజయశేఖర్

ధర్మవరం: పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయంలో గురువారం సంస్థ 69వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం బ్రాంచి మేనేజర్ విజయశేఖర్ ఆధ్వర్యంలో ఏజెంట్లకు గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్లు అందించారు. ఈ ఏడాది జనవరి 20న ఒకే రోజు దేశ వ్యాప్తంగా 5,88,107 పాలసీలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడంతో అందులో భాగస్వామ్యమైన ఏజెంట్లకు గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్లు అందించామని మేనేజర్ తెలిపారు. హెచ్‌జీపీ ఆనంద్‌రావు, రామంజినేయులు, ఏఏఓ శ్రీరాములు, బాషా, రవి, రజనికుమారి, శ్రీదేవి, రామనన, సత్యనారాయణ, నాగరాజు, నరేంద్ర, నాగేంద్ర, డీఓలు కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, ఎల్ఐసి ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనుల నుంచి మినహాయించాలి

పుట్టపర్తి అర్బన్: ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పెడపల్లి, జగరాజుపల్లి నిడిమామిడి, బత్తలపల్లి పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయిస్తామని చెబుతూనే మరిన్ని పనులను అప్పగిస్తోందన్నారు. సీఆర్ఎంటీ, కంప్యూటర్ ఆపరేటర్‌ను ప్రతి పాఠశాలకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్‌కుమార్, జిల్లా కార్యదర్శి వెంగమనాయుడు, జిల్లా కౌన్సిలర్ శ్రీనివాసులు, వెంకటేషు, నాగేంద్ర, భక్త వత్సలం, ఉపాధ్యాయుఉల శంకర్, నారాయణ, శంకర్ రెడ్డి, మురళి, హరిప్రసాద్, విక్రం కుమార్, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనం



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ అధికారులు

ఎన్పీకుంట: భూసార పరీక్షలతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా వనరుల కేంద్రం (డీఆర్సీ) ఏడీ శైలకుమారి, ఏరువాక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె.రామసుబ్బయ్య తెలిపారు. ధనియానిచెరువు రైతు సేవా కేంద్రంలో గురువారం భూసార పరీక్షల ఆవశ్యకత, ఎరువుల వాడకంపై రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరీక్షలతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఎరువుల వాడకం, నేలల ఆరోగ్యం కాపాడుకోవడం, సేంద్రియ ఎరువుల వాడకం, రైజోబియం, పాస్ఫో బ్యాక్టీరియాల వాడకం, జీవ రసాయనాలైన ట్రైకోడెర్మా విరిడీ, సుడోమోనాస్ వినియోగంపై వివరించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రైతు రాజారెడ్డి సాగు చేసిన మినుము పంట పొలాన్ని పరిశీలించి, యాజమాన్య పద్ధతులను వివరించారు. సెప్టెంబరు 15లోగా పెసర, అలసంద, మినుము మొదలగు పంటలు సాగు చేసుకోవచ్చని, ఆ తరువాత ఉలవ సాగు ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఏఓ లోకేశ్వరరెడ్డి, ఆర్ఎస్‌కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటన

సాక్షి ఎఫెక్ట్..



వేల్పుమడుగులో విష జ్వరాలపై ఆరా తీస్తున్న వైద్యాధికారి అరుణ్‌కుమార్

బత్తలపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పర్యటించారు. గురువారం 'సాక్షి'లో 'విజృంభిస్తున్న విషజ్వరాలు' శీర్షికన కథనం వెలువడడంతో స్పందించిన వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్ తమ సిబ్బందితో తంబాపురం, వేల్పుమడుగు, బత్తలపల్లి, పోట్లమర్రి గ్రామాల్లో పర్యటించారు. పరిసరాల పరిశుభ్రత, జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలోని నీరు నిల్వ ఉంచుకున్న తొట్టెలు, డ్రమ్ములు వారానికి ఒకసారి శుభ్రంగా కడిగి ఆరబెట్టుకొని తిరిగి నీరు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్, సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, పోట్లమర్రి గ్రామ సచివాలయ సెక్రటరీ నారాయణరెడ్డి, ఆరోగ్య కార్యకర్త డేవిడ్, హెల్త్ ప్రొవైడర్స్ లిఖిత, శ్రావణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోడ్పాటు అందిస్తాం



మాట్లాడుతున్న పరిశ్రమల విస్తరణాధికారి డి.సంజీవరాజు

గాండ్లపెంట: చిరు వ్యాపారులకు తోడ్పాటు అందించడమే జిల్లా పరిశ్రమల శాఖ విధి అని జిల్లా పరిశ్రమల విస్తరణాధికారి డి.సంజీవరాజు తెలిపారు. ర్యాప్ కార్యక్రమంలో భాగంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పై ఒక రోజు అవగాహనా కార్యక్రమాన్ని స్థానిక ప్రగతి మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం ఏపీఎం సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విస్తరణాధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే పీఎంఎఫ్ఎంఈ, పిఎంఈజీపి, ఐడిపి-2024-29, ముద్ర పథకాల కింద తమకు ఇష్టమైన ప్రాజెక్టులతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని కోరారు. పరిశ్రమల విస్తరణాధికారి జెపీ దుర్గేష్ 70 మంది యువకులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్లు చేశారు. కార్యక్రమంలో విస్తరణాధికారి పి.ఓబులేసు, సిసిలు షాకీర్, ప్రసాద్, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రత్నాకర్ జన్మదిన వేడుకలు



రత్నాకర్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

పుట్టపర్తి టౌన్: శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ 55వ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తిలోని రత్నాకర్ నివాసం వద్ద గురువారం ఆయన అభిమానుల నడుమ కేక్ కత్తిరించారు. పెద్దసంఖ్యలో అభిమానులు, పట్టణ ప్రముఖులు రత్నాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా ఆశయాలు కొనసాగించడంతోపాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సేవలను విస్తృత పరుస్తామన్నారు. ఆర్‌వీజే కళ్యాణ మండపంలో తోట్ల గంగాధర్ ఆధ్వర్యంలో అన్నదానంతోపాటు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. సంస్కృతి ఇంజనీరింగ్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అలాగే పుట్టపర్తి శివాలయం వీధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో రత్నాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. రత్నాకర్ హాజరై పిల్లల మధ్య కేక్ కట్ చేశారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



కొక్కంటిక్రాస్‌లో బిల్లులను పరిశీలిస్తున్న ఏడీఓ సనావుల్లా

తనకల్లు: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ ఏడీ సనావుల్లా అన్నారు. కొక్కంటిక్రాస్‌లో ఉన్న ఎరువుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఎమ్మార్పీకే ఎరువులను అమ్మాలన్నారు. దుకాణాల ముందు స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్ బిల్లులను అందజేయాలన్నారు. తహసీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, ఏఓ భారతి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఏఓ లక్ష్మీప్రియ, తహసీల్దార్ జమానుల్లా ఖాన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా షాపుల్లోని స్టాక్ రిజిష్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే ఎరువులు అమ్మాలన్నారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడితే షాపు కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భ్రూణ హత్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుదాం



మాట్లాడుతున్న ఆర్డీఓ మహేష్

ధర్మవరం అర్బన్: ధర్మవరాన్ని భ్రూణ హత్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుదామని ఆర్డీఓ మహేష్ తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పీసీ, పీఎన్‌డీటీ యాక్ట్ 1994పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎక్కడైనా అబార్షన్లు జరిగినట్లు తెలిస్తే వెంటనే ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. సీడీపీఓ లక్ష్మి మాట్లాడుతూ భ్రూణ హత్యల నివారణకు సహకరించాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్ బాలికల సంరక్షణ, బాల్య వివాహాలపైన అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ మురళినాయక్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీధర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగాభవాని పాల్గొన్నారు.

జన సురక్ష పథకాలపై అవగాహన



బాధితురాలికి చెక్ అందిస్తున్న బ్యాంక్ అధికారులు

ధర్మవరం రూరల్: మల్లాకాలువ గ్రామంలో గురువారం ఆర్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జన సురక్ష ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్బీఐ జనరల్ మేనేజర్ రాజేష్ మహాజన్, ఎల్‌డీఎంలు రమణ కుమార్, నరేష్‌రెడ్డి, బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పార్థసారథిరెడ్డి ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, జన్‌ధన్ యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి భార్య భారతికి రూ. 2లక్షల చెక్కును అందజేశారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థలం చూపాలని వినతి

తనకల్లు: కోటపల్లిలో బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం చూపాలని దళిత సంఘం నాయకులు గురువారం తహసీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు తోపు పారేసు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 223లో గ్రామ అవసరాల కోసం ఐదు సెంట్లు స్థలాన్ని కేటాయించారన్నారు. ఆ స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు హద్దులు, స్కెచ్‌లను రెవెన్యూ అధికారులు చూపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేమనారాయణ, వెంకటేశు, నరసింహులు, మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

నల్లచెరువు: మండల కేంద్రంలోని యోగి వేమన ఆలయాభివృద్ధికి నల్లచెరువుకు చెందిన తలమర్ల లక్ష్మీనారాయణ రూ.1,50,000 విరాళంగా అందించారు. ఈ మేరకు గురువారం నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక



గౌస్ లాజమ్



కె. సురేష్

ఓడీచెరువు/ నల్లచెరువు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయులను విద్యాశాఖాధికారులు గురువారం ప్రకటించారు. ఇందులో ఓడీచెరువు మండలం అచ్చామియాపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కట్టుబడి గౌస్ లాజమ్, నల్లచెరువు మండలం దేవరింటిపల్లిలోని మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు కె. సురేష్ ఉన్నారు. వీరిని ఆయా మండలాల ఎంఈఓలు రమణ,సురేష్, తిరుపాల్ నాయక్, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ శంషాద్‌బేగం, చాంద్‌బాషా



దేశ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులు

ధర్మవరం రూరల్: పట్టణంలోని రిషి పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయురాలు కరణ్ స్వరూపాసింగ్ ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులను యాజమాన్యం ఘనంగా సన్మానించింది. పాఠశాల డీన్ భాస్కర్‌రెడ్డి, సీఏఓ రవీంద్ర, ఏఓ రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ధర్మవరం: పట్టణంలోని ఉషోదయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ షేక్ శంషాద్ బేగం, పాఠశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సుబ్బారావు, ప్రభాకర్, హెచ్ఎం నాగభూషణం, ఇన్‌చార్జ్ బినోయ్ ఫ్రాన్సెస్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు సన్మానం



సీనియర్ అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం

కదిరిఅర్బన్: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గురువారం డా.సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని పురస్కరించుకుని సీనియర్ అధ్యాపకులైన మహ్మద్, సనావుల్లా,హెప్సి, మహబూబ్‌బాషాను దుశ్శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అలాగే రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన చంద్రమౌళిని పలువురు అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.